## SR & BGNR GOVERNMENT ARTS & SCIENCE COLLEGE(A): KHAMMAM

## READERS CLUB

**2020-21**

1. Chairperson - Sri KSS Ratna Prasad
2. Coordinator - Dr. R. Seetha Rama Rao
3. Members - All language lecturers

# పుస్తకం జీవితాన్ని మార్చే మార్గదర్శి

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**

పుస్తకం జీవితాన్ని మార్చే మార్గదర్శిగా ఉంటుందని ,మానవ జీవితాన్ని,ఆలోచనను మార్చేది పుస్తకమేనని యస్ఆర్అండ్బిజియస్ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల తెలగె విభాగం ఇటీవల కాలంలో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమమైన ఆవిష్కరణ-విద్యార్థి కేంద్రక కార్యక్రమానికి ఆయన గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులే ముఖ్యఅతిధిగా ఆవిష్కర్తగా ,విశ్లేషకులుగా పాల్గొనే విభిన్నమైన కార్యక్రమం 'ఆవిష్కరణ లో నాలుగవ భాగంగా బి.ఏ ఫైనల్ విద్యార్థి పేర్ల రాము విశ్లేషకుడిగా ,యువకవి తండ హరీష్గౌడ్ రాసిన 'నీటిదీపం' కవితా సంపుటిని ఎంచుకొని మాట్లాడారు. ముఖ్యఅతిధి గా బిఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థి ి ఎన్.రమ్యకృష్ణ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకత .విద్యార్థుల్లో పఠనాభిలాషను ,విశ్లేషణా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఆవిష్కరణ ను రూపొందించారు.ఈ సందర్భంగా కవితా సంపుటిలోని పలు కవితలను విద్యార్థి వక్త విపులంగా విశ్లేషిస్తూ కవితలు ఆలోచనాత్మకంగా ఉన్నాయన్నారు. 'రైతు జీవనం', 'రొట్టెలమ్మ' సైనికుల మీద రాసిన కవితలను ఉదహరించారు.ఈ కార్యక్రమంలో కవి శ్రీనివాస్ సూఫీ,తెలుగు అధ్యాపకులు సీతారాం, జె.రమేష్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు ,ఎం.వి.రమణ,చరిత్ర అధ్యాపకులు, నాగూర్, నర్సింహారావు, వెంకన్న పాల్గొన్నారు.

వార్త
Sat, 21 September 2019
https://epaper.vaartha.com/c/43828398

# పుస్తకం జీవితాన్ని మార్చే మార్గదర్శి

## ప్రిన్సిపల్ డాక్టర్ బి వెంకటేశ్వరరెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 20 : పుస్తకం జీవితాన్ని మార్చే మార్గదర్శిగా ఉంటుందని మానవ జీవితాన్ని, ఆలోచనను మార్చేది పుస్తకమని ఎస్ఆర్అండ్‌బీ జీఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల తెలుగు విభాగం ఇటీవల కాలంలో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమమైన ఆవిష్కరణ-విద్యార్థి కేంద్రక కార్యక్రమంలో ఆయన గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. విద్యార్థులే ముఖ్యఅతిథిగా ఆవిష్కర్తగా, విశ్లేషకులు పాల్గొనే విభిన్నమైన కార్యక్రమం ఆవిష్కరణలో నాలుగవ భాగంగా బీఏ ఫైనల్ విద్యార్థి పేర్ల రాము విశ్లేషకుడిగా, యువ కవి తండ హరీష్‌గౌడ్ రాసిన నీటి దీసం కవితా సంపుటిని ఎంచుకుని మాట్లాడారు. ముఖ్యఅతిథిగా బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని నక్కా రమ్యకృష్ణ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకత. ఈ సందర్భంగా కవితా సంపుటిలోని పలు కవితలను విద్యార్థి వక్త విపులంగా విశ్లేషిస్తూ సమాజంలో జరుగుతున్న హింసాత్మక సంఘటనలను ఖండిస్తూ కవితలు ఆలోచనాత్మకంగా ఉన్నాయన్నారు. రైతు జీవనం, రొట్టేలమ్మ, సైనికుల మీద రాసిన కవితలను ఉదహరించారు. కార్యక్రమంలో కవి శ్రీనివాస్, తెలుగు అధ్యాపకులు సీతారాం, జె రమేష్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీ రమణ పాల్గొన్నారు.

Sat, 21 September 2019
https://epaper.ntnews.com/c/43827902

# మాల బ్రాహ్మణి పుస్తకావిష్కరణ




**ఖమ్మంకల్చరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

స్థానిక ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఇటీవల వినూత్నంగా నిర్వహిస్తున్న ఆవిష్కరణ విద్యార్థి కేంద్రక కార్య క్రమంలో భాగంగా సోమవారం నాడు నూరా బత్తుల పెద్దన రాసిన మాల బ్రాహ్మణి కథను ముఖ్య అతిధిగా పాల్గొన్న బీఏ విద్యార్థిని సంధ్య, పుస్తక వరిచయ కర్త బీఏ ద్వితీయ విద్యార్థి వంశీకృష్ణ, గౌరవ అతిధిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్, తెలుగుశాఖాధిపతి డా.జె.రమేష్‌తో కలిసి ఆవిష్కరించారు.విద్యార్థి విశ్వేషకుడు వంశీ మాట్లాడుతూ కుల వివక్ష గాడత ఇంకా తగ్గలేదని మనిషి ప్రాణాన్ని కులం చంపేస్తున్నదని ఈ కథ ద్వారా రచయిత కుల వివక్ష అంతిమవ్వాలనే ఆకాంక్షను వ్యక్తం చేశాడని తెలిపారు.ప్రకృతిలో అందరూ సమానమనే భావన రావాలని రచయిత ఉద్దేశించారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు సీతారాం,పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంవి.రమణ, కామర్స్ అధ్యాపకులు ఎస్.రమేష్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# భావాలను పంచుకునేది భాష

## 'గిడుగు' జయంతిలో విశ్రాంత ఆచార్యుడు డాక్టర్ సుబ్బారావు



మాట్లాడుతున్న డాక్టర్ సుబ్బారావు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 29: మానవ సమాజం తమ భావాలను పంచుకునేది భాష ద్వారానేనని విశ్రాంత ఆచార్యుడు డాక్టర్ పొత్తూరి సుబ్బారావు పేర్కొన్నారు. నగరంలోని ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన తెలుగు భాషా దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా 70 మిలియన్ల మంది మాట్లాడుతున్న భాషగా తెలుగు విరాజిల్లుతోందని అన్నారు. గిడుగు, గురజాడలు భాషా సంస్కరణలను ప్రవేశ పెట్టారన్నారు. మాతృభాషను మరవకుండా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ మాట్లాడుతూ మానవ మూలాల్లో కీలకమైనది భాష అని అభివర్ణించారు. ఒక వ్యక్తి జ్ఞానాన్ని ఇనుమడింపజేసేది భాషేనని పేర్కొన్నారు. చరిత్ర అధ్యాపకులు సీహెచ్ వెంకటేశ్వర్లు తమ సందేశాన్ని అందించారు. తెలుగు అధ్యాపకులు వెంకటేశ్వర్లు, మేఘమాల, లక్ష్మీకాంతం, చేకూరి రమేష్, ఎంవీ రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్మార్ట్‌కిడ్స్‌లో తెలుగుభాషా దినోత్సవం

ప్రముఖ కవి గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి గొప్పతనాన్ని చిన్నారులకు వివరించారు. పాఠశాల అధినేత చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, టీచర్లు పాల్గొన్నారు.

Fri, 30 August 2019
https://epaper.ntnews.com/c/43021313